# 122 కిలోల గంజాయి పట్టివేత

**–కారు, మూడు సెల్ ఫోన్లు సీజ్, ముగ్గురు అరెస్ట్**




**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 19)** :నాతవరం మండలం ములగపూడి వద్ద 122 కిలోల గంజాయి పట్టుకున్నట్లు నర్సీపట్నం సబ్ డివిజనల్ అధికారి బి. శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నంరూరల్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారని అన్నారు. నర్సీపట్నం నుండి తుని వైపు వెళుతున్న ఎపి16 సిఎం 5238 నంబర్ గల ఫోర్డ్ కారులో 122 కిలోల గంజాయిని గుర్తించారు. పోలీసులను చూసి పారిపోతుండగా ముద్దాయిలను వెంబడించి పట్టుకున్నామని డిఎస్పి తెలిపారు. వారి నుండి వివరాలు సేకరించగా ఒరిస్సా బోర్డర్ రాళ్లగడ్డ వద్ద కేజీ 5000 చొప్పున 122 కిలోల గంజాయిని ఆరు లక్షల పదివేలకు ఖరీదు చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి, కారుతోపాటు గంజాయి తుని చేరిన తర్వాత మిగతా సోము అక్కడ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. కారుని సీజ్ చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు డి.ఎస్.పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రూరల్ సీఐ రేవతమ్మ, నాతవరం ఎస్సై భీమరాజు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ప్రైవేటు ఆసుపత్రులు వైద్యారోగ్యశాఖ నిబంధనలు.. పాటించాలి..






**డిఎం & హెచ్ఓ...**

**కురుపాం/సాలూరు, పెన్ పవర్, ఫిబ్రవరి19** : ప్రైవేటు ఆసుపత్రులు వైద్యారోగ్యశాఖ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సాలూరులో ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిలడెల్ఫియా లెప్రసీ హాస్పిటల్, జ్యోతి హాస్పిటల్ మరియు స్కానింగ్ సెంటర్స్, మామిడిపల్లి లో లక్ష్మీ డయాగ్నొస్టిక్ సెంటర్ లను తనిఖీ చేసి నిర్దేశించిన మార్గదర్శకాలు,నిబంధనలు ఏ మేరకు అమలు చేస్తున్నారో పరిశీలించారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించి ధృవపత్రాలను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి ఆసుపత్రిలో తనిఖీలు, పరీక్షలకు వచ్చిన వారి వివరాలు స్పష్టంగా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు.ల్యాబ్ రికార్డులు తనిఖీ చేశారు. వైద్య పరీక్షలు,ఆరోగ్య తనిఖీల రుసుము వివరాలు ఆసుపత్రిలో ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ పై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పిసిపిఎన్డిటి యాక్ట్ నిబంధనలు పాటిస్తున్న తీరు,సంబంధిత పోస్టర్స్ అక్కడ ప్రదర్శించినదీ,లేనిదీ పరిశీలించారు.గర్భిణీ స్కానింగ్ వివరాలు ఫార్మ్ ఎఫ్ లో విధిగా నమోదు చేయాలన్నారు.శస్త్ర చికిత్సలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా అనస్థీషియా డాక్టర్ అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ విధానం పై పరిశీలించి పరికరాల పనితీరు, వినియోగం పై సిబ్బందికి నైపుణ్యం ఉండాలన్నారు.ఆరోగ్య సూచనలు తెలియజేసే పోస్టర్లు ఆసుపత్రిలో ప్రదర్శించాలన్నారు. ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు పాటించాలని, ఏవిధమైన లోపాలు గుర్తించినా తగు శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆరోగ్య కార్యాలయ డెమో వి. సన్యాసిరావు,వై.యోగీశ్వర రెడ్డి, సిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి





**హౌసింగ్ రివ్యూలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఫిబ్రవరి 19** :ఎన్.టి.ఆర్. కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మా ణాల నాణ్యత విషయంలో రాజీపడ కుండా పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అధికా రులంతా సమన్వయంతో వ్యవహరించి మరిం త పురోగతి సాధించాలని, వ్యక్తిగత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని నిర్దేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలి క వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దే శిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికా రులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. వచ్చే ఏడాది మా ర్చి నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా ఇప్ప టి నుంచే వేగం పెంచాలని, తగిన కార్యాచరణ రూపొందించుకొని నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను సాగించాలని కలెక్టర్ చెప్పారు.అనకా పల్లి జిల్లా కుంచంగి, సబ్బవరం మండలం పెద ముషిడివాడలో స్థానికుల నుంచి కొన్ని సమ స్యలు ఎదురవుతున్నాయని, పనులు ముందు కు సాగటం లేదని హౌసింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో సంప్రదించి సమస్యను వివరించారు. పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేఅవుట్ పరిధిలో ఉన్న గ్రావెల్ ను తవ్వుకొని అక్కడి పనులు వాడుకుం టున్నప్పటికీ స్థానిక అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్నారని తెలుపగా మైన్స్ శాఖఅధికా రులతో కలెక్టర్ మాట్లాడారు. భవిష్యత్తులో అ లాంటివి పునరావృతం కాకుండా చూసుకోవా లని చెప్పారు.

ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, డీఈలు సూర్యారావు, నారాయణ ప్రసాద్, లేఅవుట్ ఇన్ఛార్జిలుగా వ్యవహరిస్తు న్న ఏడీసీ రమణమూర్తి, యూసీడీ పీడీ సత్య వేణి, డీసీవో ప్రవీణ, ఎస్.డి.సి.లు శేష శైలజ, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం




**గంజాయి నియంత్రణ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐపిఎస్**

**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**.విశాఖపట్నం రేంజ్ కార్యాలయం నుండి నిర్వహించిన గంజాయి నియంత్రణ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీ.జీ.ఆర్.ఎస్),ఎన్.బి.డబ్ల్యూ అమలు,సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు పోక్సో కేసులు,హేయమైన నేరాలు సంబంధించిన కేసులు పై సమీక్ష నిర్వహించారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న, గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక షీట్స్ తయారు చేయాలన్నారు.గంజాయి ఆస్తుల స్వాధీనానికి మరియు పీ.డీ యాక్ట్ పెట్టేందుకు వివిధ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న కేసుల పురోగతిని విశ్లేషించి,వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఐజీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హిట్ అండ్ రన్ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు.

అలాగే,నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోక్సో,మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి కేసులను త్వరగా విచారణకు తీసుకువెళ్లాలని,బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు తుహిన్ సిన్హా, వకుల్ జిందాల్, అమిత్ బర్దర్, కె.వి.మహేశ్వర్ రెడ్డి,ఎస్.వి.మాధవరెడ్డి, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం,శ్రీకాకుళం మరియు మన్యం పార్వతీపురం జిల్లాల ఎస్పీలు ఇతర జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

## చింతపల్లిలో ఏడవ రోజు పిసా శిక్షణ తరగతులు

- ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 19:**–చింతపల్లిమండల పరిషత్ సమావేశ మందిరము మరియు వెలుగు సమావేశం 7వ రోజు ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినవి గ్రామ సభలకు ఎన్నిక కాబడిన పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు పిసాచట్టం1996నిబంధనలపై వాటి హక్కులు విధులు పరిమితులపై పిసా చట్టం మీద అవగాహన తరగతులు జరిగినవి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య , ఎంపీటీసీలు సర్పంచ్ లు,డ్వాక్రా మహిళలు, పాల్గొన్నారు రోజుకు 200 మంది చొప్పున తరగతులుజరుగుచున్నవి. ఈ కార్యక్రమానికి పరిశీలన నిమిత్తం రాష్ట్రం నుండి పరిశీలకులుగా
కె నాగరాజు ,చిన్నారావు హాజరై యున్నారు. ఈ తరగతులు 21 వ తేదీ వరకు షెడ్యూలు వారి జరుగును.

## ఇ శ్రమ పోర్టల్ నమోదు అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత.

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ.





**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19.** అల్లూరి జిల్లా అసంఘటిత కార్మికులను ఇ శ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ తెలిపారు. అసంఘిటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇ శ్రమ పోర్టల్ అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మికశాఖ, ఐసిడిఎస్,జిల్లా విద్యాశాఖ, జిల్లా పరిశ్రమ శాఖ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ,డి.ఆర్.డి. ఏ,పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ,గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిద శాఖలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను
ఇ శ్రమలో నమోదు చేసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందించాలన్నారు.

ప్రమాద వశాత్తు మరణించిన కార్మికులకు 2 లక్షలు రూపాయలు.పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి
2 లక్షలు రూపాయలు , పాక్షికక అంగ వైకల్యం పొందిన వారికి 1 లక్ష రూపాయలు బీమా సౌకర్యం పొందవచ్చని జాయింట్ కలెక్టర్ వివరించారు.

వ్యవసాయ కార్మికులు,ఆశా వర్కర్లు,వలస కార్మికులు, ఇళ్లు,దుకాణాలలో పనిచేసే కార్మికులు,కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు,పాల వ్యాపారులు,చేతవృత్తుల పరివారు.భవన నిర్మాణ కార్మికులు,ఉపాధి హామీ కూలీలు,జీపులు ఆటో డ్రైవర్లు,ఇపిఎఫ్,ఇఎస్ఐ లేని కార్మికులను ఇ శ్రమలో నమోదు చేయాలని చెప్పారు. మీ సేవా కేంద్రాలు,దగ్గరలో ఉన్న గ్రామ సచివాలయం నమోదు చేసుకోవచ్చని చెప్పారు.(ఇశ్రమ. గవర్నమెంట్.ఇన్) వెబ్సైట్లో వ్యక్తిగతంగా నమోదు చేసుకోవచ్చన్నారు.

జిల్లా అధికారులు ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్న అసంఘటిత కార్మికులను ఇశ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. మార్చి 31వ తేదీలోగా ఇశ్రమ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి టి. సుజాత,జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు,జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్,ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి,గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ కె. జవహార్ కుమార్,పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, సహాయ కార్మిక అధికారి పి. సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డిఐఇఓ కు ఆచార్య దేవోభవ అవార్డు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి డి. మంజులవీణ కు ఆచార్య దేవోభవ అవార్డు లభించింది. గణిత శాస్త్ర అధ్యాపకులుగా, ఉమ్మడి జిల్లాల ఆర్ ఐ ఓ గా, పార్వతీపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా అందించిన సేవలకు గాను ప్రియదర్శిని సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ , 2025 సంవత్సరానికి ఈ అవార్డును అందించారు.1998 సంవత్సరంలో రాష్ట్ర సర్వీస్ కమిషన్ ద్వారా గణితశాస్త్ర అధ్యాపకులుగా ఎంపికై శ్రీకాకుళం జిల్లా మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సర్వీస్ లో చేరారు. వివిధ ప్రాంతాల్లో 10 సంవత్సరాల పాటు గణితశాస్త్ర అధ్యాపకులుగా, 17 సంవత్సరాలు వివిధ కళాశాలల ప్రధాన ఆచార్యులుగా, ఉమ్మడి జిల్లాల ఆర్ ఐ ఓ గా, పార్వతీపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా సేవలను అందించారు. ప్రస్తుతం మక్కువ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులుగా పనిచేస్తూ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా సేవలను అందిస్తున్నారు. ప్రవేశాలు, విద్యా ప్రమాణాలు, పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పరంగా, ఫలితాల సాధనలోను జిల్లాను ముందుంచడంలో అవార్డును అందించారని మంజుల వీణ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అవార్డు రావడం పట్ల మంజుల వీణ ను అభినందించారు. ఉత్తమ సేవలు అందించాలని అన్నారు.

# నిరుపేద పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 న రద్దు చేయాలి.






- కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి.
- ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకోవాలి.
- అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్.ఎఫ్) ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ, డిమాండ్.

**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 19.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో (ఐ.టి.డి.ఏ)గేటు ముందు పాడేరులో ఆందోళన చేసిన (ఏ.ఐ.ఎస్.ఎఫ్) గిరిజన విద్యార్థిని,విద్యార్థులు నాయకులు కామన్ పిజి సెట్ ఆలోచన విరామించుకోవాలని,పిజి సెట్ రద్దు చేయాలనీ, (ఏ.యూనివర్సిటి కి ఆ యూనివర్శిటీ)లో ప్రవేశపరీక్షలు పెట్టి విద్యార్థులు బాగా చదువుకునేలా చొరవ తీసుకోవాలని,ప్రయివేట్ యూనివర్సిటీల కొమ్ముకాస్తూ విద్యార్థులు జీవితాన్ని నాశనం చేయకూడదని మంగళవారం స్థానిక ఐ.టి.డి.ఏ గేటు బైట నిరసన చేశారు,అనంతరం జాయింట్ కలెక్టర్,ఇంచార్జ్ పిఓ అభిషేక్ గౌడ ని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా (ఏ.ఐ.ఎస్.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి,కె.రాజశేఖర్,జిల్లా అధ్యక్షులు వి.కృష్ణ, మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీ సెట్ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని అన్నారు.

2021 సంవత్సరం ముందు పీజీ సెట్ల నిర్వహణ (ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ) పీజీ ప్రవేశాలు నిర్వహించే వారని 2021 సంవత్సరంలో (వై.సీ.పీ ప్రభుత్వం) నూతన జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారన్నారు.

ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వలన 2021 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాల్లో 30% నుండి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విద్యార్థులు లేక ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని ఆయన అన్నారు.

2024 ఎన్నికల హామీలలో భాగంగా నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి (ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ) ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు.ఇటీవల ఉన్నత విద్యామండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రదేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉందని (ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ) పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్నే కొనసాగిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా 50% శాతం పైగా డిపార్ట్మెంట్లల్లో అడ్మిషన్స్ లేక ఉన్న సందర్భంలో మళ్ళీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను పూర్తి స్థాయిలో ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వావిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా(ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ) ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో (ఏ.ఐ.ఎస్.ఎఫ్) మండల నాయకులు ఎస్ జగదీశ్, అజిత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహాలు లేని లబ్ధిదారులు ఆవాస్ 2.0 సర్వే చేయించుకోవాలి.



- గృహ లేని అర్హత కలిగిన కుటుంబాల వద్దకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెళ్లి సర్వే చేపట్టాలి
- జీకే వీధి మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గృహాలు లేని లబ్ధిదారుల కొరకు సర్వే చేపట్టడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆవాస్ 2.0 సర్వేను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గృహాలు లేని అర్హత కలిగిన కుటుంబాల వద్దకు వెళ్లి సర్వే చేపట్టాలని గూడెం కొత్త వీధి మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు బుధవారం మీడియాకు తెలిపారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పీఎం జన్ మన్ ద్వారా పివిటిజి గిరిజనులకు మంజూరైన గృహాలు త్వరితగతిన పూర్తి చేయటానికి ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, త్వరితగతిన బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఆవాస్ 2.0 సర్వే కొన్ని పంచాయితీలలో అధికారులు మంద గోండిగా జరిగిస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం హయాంలో పనిచేసినట్లు ఇప్పటికీ వారు భావిస్తూ వైసిపి నాయకుల మాటలకు కట్టుబడి ఉంటున్నారని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం మేలు చేయాలని చూస్తుంటే సర్వే చేయటానికి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల వలన ప్రభుత్వ లక్ష్యం నెరవేరటంలేదని, అటువంటి అధికారులను గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. ఆవాస్ 2.0 సర్వేలో నిర్లక్ష్యం చేస్తే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని, మండలంలో చాలా పంచాయితీలలో ఇప్పటివరకు సర్వే జరగలేదని గృహాలు లేని వారిని గుర్తించి అటువంటి వారికి సర్వే చేయాలని ముర్ల కోటేశ్వరరావు ఒక ప్రకటనలో అధికారులను కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటు సారా, ద్విచక్ర వాహనాల స్వాధీనం...



**కురుపాం, కొమరాడ,, ఫిబ్రవరి 19:** అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ విభాగం, విజయనగరం పి. రామచంద్ర రావు , అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ప్రోహినబిషన్ %డ% ఎక్సైజ్ వారి ఆదేశముల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో రాజ్యలక్ష్మీపురం గ్రామ సరిహద్దు వద్ద దారి కపాల నిర్వహించి అక్రమముగా నాటు సారా రవాణా చేయుచున్న ఒక ఆసామి (రాగోలు ఉదయ్)
ను అదుపు లోనికి తీసుకొని ఎనభై (80)లీటర్ల నాటు సారాను మరియు ఒక ద్విచక్ర వాహనం(హొండా డియో)ను స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి మరల పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో. దంగభద్ర గ్రామ సరిహద్దు వద్ద దారి కపాల నిర్వహించి అక్రమముగా నాటు సారా రవాణా చేయుచున్న ఒక ఆసామి(పీడిక రాజా రావు) అదుపు లోనికి తీసుకొని నలభై (40)లీటర్ల నాటు సారాను మరియు ఒక ద్విచక్ర వాహనం(హీరో హొండ పాషన్ ప్రో)ను స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇదే కేసు నందు ఇంకొక ముద్దాయి(మెళ్ళక రాజేంద్ర)ని జత పరిచి పారిపోయినట్లుగా కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం కేసులను ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్, పార్వతీపురం వారికి బదిలీ చేయడం జరిగింది. రూట్ వాచ్ నందు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.ఎస్. సింహాద్రి గారు, హెచ్.సి. జి. సుదర్శన్ కుమార్, కానిస్టేబుల్స్ ఎల్. జగన్నాధ రావు, జి.మనోజ్ పాల్గొన్నారు.

## బెయర్ ఎన్ పవర్ ఇన్నోవేషన్ 2024-2025






**పెదబయలు, పెన్ పవర్ (ఫిబ్రవరి 19)**
అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు కేంద్రంలో గల సిహెచ్ పాఠశాలలో బెయర్ ఎన్ పవర్ ఇన్నోవేషన్ సమితి 2024 2025 కార్యక్రమం ప్రాజెక్ట్ మేనేజర్ నరగనేని విరజాజి మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు జిల్లాల నుండి, 31 పాఠశాలలకు చెందిన, చిన్నారి బాలికల శాస్త్రవేత్తలు 60 స్టాల్స్ ను ఏర్పాటు చేసి, బాలికలు నేర్చుకున్న ఇన్నోవేషన్ను ప్రదర్శించారు. ఈ చిన్నారి బాలికల శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయోగాలను ఎంతో ఆకట్టుకున్నాయి. బాలికల విద్యతోపాటు విజ్ఞాన నైపుణ్యాన్ని అందించి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడంలో బెయర్ సంస్థ ఎంతగానో కృషి చేస్తుంది. విద్యార్థుల యొక్క విజ్ఞాన నైపుణ్యతలను ఎంతగానో, మెరుగుపరిచేందుకు ఈ సంస్థ ప్రోత్సహిస్తుంది. ఈ చిన్నారి బాలికల శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాలను, నేరుగా బెయర్ సంస్థ ఫౌండర్ మేడం ధనలక్ష్మి, కో ఫౌండర్ నారాయణన్, యాజమాన్యం పరిశీలించి బాలికలను అభినందించారు. సంస్థ కో ఫౌండర్ నారాయణన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞాన నైపుణ్యతలను అందించేందుకు బెయర్ సంస్థ ఆధ్వర్యంలో మూడు జిల్లాలాల్లో 31 పాఠశాలల్లో, 7363 మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, అనంతరం 2024–25 సంవత్సరంలో, విద్యార్థులు నేర్చుకున్న విజ్ఞానాన్ని, పాడేరు కేంద్రంలో సిహెచ్ పాఠశాలలో ప్రదర్శించడం జరిగిందని, ఇందులో బెస్ట్ స్టూడెంట్స్ ని సెలెక్ట్ చేసి సర్టిఫికెట్లు, బహుమతులు ఇవ్వడం జరిగిందని, మరింత ప్రోత్సాహం అందించి మున్ముందు ఇంకా అనేకమంది విద్యార్థులకు ఈ ఇన్నోవేషన్ ద్వారా ప్రయోజకులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిఎస్ఓ టి నాగేశ్వరరావు, సిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాభవాని, వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులు బెయర్ సంస్థ యాజమాన్యం పాల్గొన్నారు.

## కేజీబీవీలో సమగ్ర శిక్ష ఏసిపి తనిఖీ



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి19:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, అలాగే కళాశాలను పాడేరు అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ స్వామి నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన... విద్యార్థులు మంచి పట్టుదలతో విద్యాభ్యాసం చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సూచించారు. మెనూ, విద్యార్థుల సంఖ్య, హాజరు తదితర వివరాలను కేజీబీవీ ప్రిన్సిపాల్ పరిమళ ను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు సమీక్షిస్తున్న వేళ విద్యార్థులు ఏకాగ్రతతో, ఆసక్తిగా వ్యవహరించి అన్ని పాఠ్యాంశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి....



**కురుపాం /జియ్యమ్మవలస, పెన్ పవర్, ఫిబ్రవరి–19,** మండలంలోని జోగులుడుమ్మ లో వైసిపి కార్యకర్త ముదిలి సింహాచలం తల్లి ముదిలి అమ్మనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు. అనంతరం కొండచిలకాం లో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జెడ్పీటీసీ కద్రక బలరాం కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శ లో ఆమె తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మొదటి అడుగు యు చీడిపాలెం



### సంతృప్తిని వ్యక్తపరచిన సర్పంచ్ దడాల రమేష్

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 19:** మండలంలోని అతి మారుమూల యు చీడిపాలెం పంచాయితీలో గల పివిటిజి గ్రామాల్లో స్ధానిక సర్పంచ్ దడాల రమేష్ పలు మంచినీటి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా బుధవారం స్ధానిక వార్డు సభ్యులు, పీసా కమిటీలతో కలిసి బిళ్ళపాలెం, ఎండకోట, గొల్లబంద గ్రామాల్లో మంచినీటి కుళాయిలను ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీసా వైస్ ప్రెసిడెంట్ గేమ్మెలి సింహాద్రి మాట్లాడుతూ... ఎన్నాళ్లనించో త్రాగునీరు లేక చాలా దూరంనుంచి కాలవ నీళ్ళు తెచ్చుకొనే వాళ్ళమని, దీనివల్ల వ్యాధులు బారిన పడే వాళ్ళమని, ఇప్పుడు గ్రావిటీ వాటర్ ప్రారంభోత్సవం చెయ్యడం వలన ఇకపై ఆ ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు.ఇప్పటి వరకు మా కష్టాలు పట్టించుకొనే నాథుడే లేడని,ఈ సర్పంచ్ హయాంలో మా గ్రామాల్లో అభివృద్ధి మొదలయిందని అన్నారు

మర్రిపాకలు, జెర్రిగొంది, పాలసముద్రం, వేమనాపాలెం తీగలమెట్ట, గొల్లబంద, ఎండకోట, బిళ్ళపాలెం, సంగంవలస గ్రామాలకు నీటి సమస్య తీరిందని, అలాగే క%శీ%టవరం, బిల్లపాలెం, తోటచిలుక, పాలసముద్రం, నాలుగు గ్రామాలకు కొత్తగా విద్యుత్ లైన్ వెయ్యించారని అలాగే చాలా గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయిస్తున్నారని, సర్పంచ్ గారికి రుణపడి వుంటామని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని మారుమూల పంచాయతీనీ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎంతోకొంత అభివృద్ధి సాధించడానికి పంచాయితీ ప్రజల పూర్తి సహకారమే కారణమని అన్నారు.

ఇందులో భాగస్తులైన ప్రజా ప్రతినిధులకు,మండల, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులకు పంచాయితీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నమని సర్పంచ్ అన్నారు. పంచాయతీలో ఇంకా చాలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సర్పంచ్ గా నాలుగు సంత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి విషయంలో తాను వ్యక్తిగతంగా సంతృప్తికరణంగా వున్నానని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు,ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## బాలారం హైస్కూల్ టీచర్ మృతి.



**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19:** మండలంలోని బాలారం ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర టీచరుగా పనిచేస్తున్న తూచ్చ దేముడు హృదయ సంబధిత సమస్య తో గురువారం మృతి చెందారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కన్నారావు తెలిపారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య (గుండె) సమస్య తో బాధపడుతున్న దేముడు గురువారం నర్సీపట్నం లో తీవ్ర అస్వస్థత కు గురై మృతి చెందినట్టు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన భార్య నర్సీపట్నం గర్ల్స్ హై స్కూల్ లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన దేముడు మృతి పట్ల పాఠశాల హెచ్ ఎం కన్నరావు,మండల విద్యాశాఖధికార్లు రాంబాబు, నాగ భూషణం, స్థానిక పాఠశాల సహా చర ఉపాద్యాయులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన




**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 19) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వి.యస్.ఎన్ బ్లడ్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంకు విశేష స్పందన లభించింది. నర్సీపట్నం ప్రభుత్వ హాస్పిటల్ లో బ్లడ్ సర్వీస్ ఫౌండర్ వీరమాచినేని సందీప్ ఈ రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి యువకుల నుండి ఎక్కువ స్పందన లభించింది. ఈ శిబిరాన్ని హాస్పిటల్ సూపరింటెండెంట్ సుధాశారధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ నాయకుల పుట్టినరోజులు, వర్ధంతిలు, సినిమా హీరోల పుట్టినరోజులకి ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు కానీ, ఈ దేశం కోసం, ధర్మం కోసం, ప్రాణత్యాగం చేసినటువంటి మహానుభావుల పేరుతో నిర్వహించడం అభినందనీయమన్నారు. దీనివల్ల సమాజంలో యువత ఎక్కువగా స్ఫూర్తి పొందుతారని, వారిని స్మరించుకోవడం కూడా జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తాన్ని దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడవలసిందిగా నేటి యువతకు పిలుపునిచ్చారు. ఇటువంటి స్ఫూర్తి దాయకమైన కార్యక్రమాన్ని నిర్వహించిన సందీప్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిషి కాలేజ్ కరస్పాండెంట్ సతీష్, బిజెపి జిల్లా సహా సభ్యత్వ ప్రముఖ్ పాకలపాటి అరవింద్ రాజు, రిషి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్నిమాంబ ఆలయంలో హుండీ లెక్కింపు



**పెన్ పవర్ జ్ఞానాపురం ఫిబ్రవరి 19,** జ్ఞానాపురం ఏర్నిమాంబ ఆలయంలో బుధవారం జనవరి 10 నుంచి ఫిబ్రవరి 19 వరకు రూ.15,50,308/-.లు, ఆదాయం వచ్చిందని. మరియు 58 గ్రాముల 100 మి.గ్రా బంగారం, 8 కేజీల 051 గ్రాముల వెండి వచ్చినది. ఈఓ డి వి ఎస్ సురేష్ బాబా ఆధ్వర్యంలో ఎం.నీలిమ, కె .శ్రీనివాసరావుల పర్యవేక్షణలో , శ్రీహరి సేవ సంఘం, గోపాలపట్నం వారు ఆలయ ధర్మ కర్తలు ,పోలీస్ వారు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఇల్లు చురుగ్గా నిర్మాణాలు చేపట్టాలి..



**కురుపాం ,పెన్ పవర్, ఫిబ్రవరి-19:** త్వరితగతిన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం కింద మంజూరైన ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ ఆశుతోష్ శ్రీవాత్సవ సూచించారు. బుధవారం కురుపాం ఎంపీడీఓ కార్యాలయం వద్ద హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు మండలంలో ప్రస్తుతం పూర్తయిన ఇల్లు మరియు వివిధ దశల్లో ఉన్న ఇల్లు యొక్క పూర్తి వివరాలను గ్రామాల వరిగా సమీక్ష చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 50 శాతం ఇల్లు నిర్మాణం పూర్తి చేసినందుకు సిబ్బందిని అభినందించి మిగతా 50 శాతం ఇల్లు కూడా మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె .ఉమామహేశ్వరి, ఈవోపిఆర్డి జె. రమేష్ , హౌసింగ్ ఏఈ అచ్చయమ్మ, ఏవో చంద్రశేఖర్, హౌసింగ్ వర్కర్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజేష్ , హౌసింగ్ సిబ్బంది,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




### : పీసా చట్టంపై శిక్షణన సద్వినియోగం చేసుకోవాలి

..

పిసా చట్టంపై ఇస్తున్నటువంటి శిక్షణను పీసా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఆశుతోష్ శ్రీవాత్సవ అన్నారు.ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పిసా చట్టంపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామస్థాయిలో పీసా చట్టం యొక్క విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి జె. రమేష్, ఏవో చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం బి. వెంకట్, రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాస్, కె. చంద్రశేఖర్, విజయకాంత్ పాల్గొన్నారు.

## విశాఖ విమల విద్యాలయం క్రమబద్ధీకరణకు చొరవ చూపండి



**గాజువాక:పెన్ పవర్, ఫిబ్రవరి 19:** విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన విశాఖ విమల విద్యాలయం పాఠశాల లను క్రమబద్దీకరణ – ఉపాధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పల్లా శ్రీనివాసరావు స్థానిక శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు

విశాఖ విమల విద్యాలయం ఉక్కునగరం, బీసీ రోడ్డు శాఖ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది , పూర్వ విద్యార్థులతో కలిసి గాజువాక తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే పల్లా కు ప్రస్తుత సమస్యలపై విషయదీకరించారు. ఉపాధ్యాయులతో చర్చలు జరిపి, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో చర్చించి 2025 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ వెంటనే ప్రారంభించాలని, విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ప్రత్యేకంగా ఈ పాఠశాలల సమస్యపై చర్చిస్తానని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పురందేశ్వరి కు కూడా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని, కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వము తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, విమల విద్యాలయం పాఠశాలలను ప్రగతిపథం లో నడిపించడంలో, ఉపాధ్యాయుల జీతభత్యాలపై త్వరలోనే నిధులు విడుదల చేస్తామని అధికారుల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. అడ్మిషన్స్ కు సంబంధించిన విషయలనూ కూడా చర్చించి, నూతన అడ్మిషన్లకు ప్రక్రియ మొదలుపెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల స్థానిక యాజమాన్యం దయాసిస్ అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యేగా పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్యే గారి కృషికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తరపున మొల్లి పెంటిరాజు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అప్పారావు, సూర్య ప్రతాప్, అనిత, రవి, సుగుణమని, లత, స్వర్ణలత,సత్య కుమారి, జ్యోతి, దేవదాస్, విజయ కుమారి, నిరీక్షణ, భవాని ,వసంత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు..ఎల్టీఆర్ చట్టం ఉల్లంఘన అవుతుంది,పట్టించుకొండి

ఆదివాసీ జెఏసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** ఎమ్మెల్యే గారు ఎల్టీర్ చట్టం (భూబదాలయింపు నిషేధ చట్టం)ఉల్లంఘన అవుతుంది పట్టించుకొండని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుకు సూచించారు.భూబదాలయింపు నిషేధ చట్టమైన 1/70 చట్టం సవరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ ని ప్రకటించిన నేపథ్యంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి,చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సవరణ చేయమని,ఆదివాసీల చట్టాలను గౌరవిస్తామనీ,పరిరక్షిస్తామని ప్రకటించారు.ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వారం రోజుల్లో 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో పూర్తిగా 1/59,1/70 చట్టాలు అమలులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం ఆడాకులలో 27 మంది,ఆర్. కొత్తూరులో 8 మంది గిరిజనేతర రైతులు తాము సాగుచేసుకొంటున్న భుములను వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి,ఈ-పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరడంతో ఆఘామేఘాల మీద రెవెన్యూ శాఖ గ్రామ సభ ఏర్పాటుకు సంసిద్ధతమైతే,5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులతో గ్రామ సభ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని జనవరి నెలలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసిగా అడ్డుకొంది.ప్రభుత్వం నిర్వహించే సభలు,సమావేశాలకు 3 రోజుల ముందుగానే పత్రిక ప్రకటన చేయాల్సి ఉంది,కానీ ఈ నెల 18వ తారీఖున ఆడాకుల గ్రామంలో గ్రామ సభ ఉందని 17వ తారీఖున పత్రిక ప్రకటన చేయడం దేనికి సంకేతం,మరో వైపు ఎమ్ఎల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అయినా సభ నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి కొయ్యూరు మండల కమిటీ కన్వీనర్ సాగిన సంజీవ్,కోకన్వీనర్ ఉల్లి సూరిబాబు,జిల్లా కోకన్వీనర్ పాడి లోవరాజు,అశోక్ లాల్,పద్మశ్రీను,శ్యామల వరలక్ష్మి ఇంటలెక్సవల్ సభ్యుడు పాపారావు తదితరులు ఆ సభకు హాజరై 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడం చట్ట ఉల్లంఘన అవుతుందని,ఎట్టి పరిస్థితిలోను పట్టాలు ఇవ్వొద్దని సభలో తహశీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యేగా ఎందుకు స్పందించడం లేదని,ఉద్యమాలకు పేటెంట్ హక్కులు మావేనని చెప్పుకునే కమ్యూనిస్టులు ఎక్కడ కనిపించడం లేదు.భూబదాలయింపు నిషేధ చట్టం విషయంలో అయ్యన్న వ్యాఖ్యాలకు రియాక్ట్ అయ్యి, ఆడాకుల ఆదివాసేతరులకు సపోర్ట్ గా ఉండవద్దని హితవు పలుకుతూ,5 వ షెడ్యూల్డ్ భూభాగం కాపాడు కోవల్సిన భాధ్యత ప్రతి ఆదివాసీ పైన ఉందని,తేడా వస్తే పోరాటానికి సిద్ధంగా ఉండాలని రాజబాబు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి.

- ఇది ప్రమాదం కాదు ఎవరో హత్య చేసి పడేసారు అని అనుమానం వ్యక్త్యం చేస్తున్న తండ్రి చంటిబాబు.????





**హుకుంపేట,పెన్ పవర్ పిబ్రవరి 19.** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం ములియాపుట్టు గ్రామానికి చెందిన శ్రీకాంత్ మంగళవారం స్నెహితులను కలవటానికి ములియాపుట్టు గ్రామం నుంచి పాడేరు పట్టణం కి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో పాటిమమిడి దగ్గర కలవర్ట్ ను ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందినట్టు స్థానికులు గుర్తిచారు.

తల్లి తండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్త్యం చేసారు. ములియాపుట్టు గ్రామంలో విషదాఛాయలు అమలుకున్నాయి.

తండ్రి చంటిబాబు ఇది ప్రమాదం కాదు ఎవరో హత్య చేసి పడేసారు అని అనుమానం వ్యక్త్యం చేసారు.

స్థానిక ఎస్.ఐ కేసు నమోదు చేసి విచారణ జరిపిస్తాం అన్నారు.శ్రీకాంత్ పైన గతంలో అనేక కేసులు ఉన్నట్టు స్థానిక ఎస్సై.సురేష్ తెలిపారు తెలిపారు.

# గిరిజన ఉత్పత్తుల సేకరణపై ప్రత్యేక దృష్టి

### 5 వ తేదీ లోగా అంగన్వాడీలకు సరుకులు పంపిణీ

### ఐటిడిఏ పి.ఓ,జెసి డా.ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19.** అల్లూరి జిల్లా గిరిజన ఉత్పత్తుల సేకరణపై జిసిసి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఐటిడిఏ పి.ఓ,జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు.బుధవారం ఐటిడిఏ కార్యాలయంలో జిసిసి అధికారులతో గిరిజన సహాకార సంస్థ కార్య కలాపాలపై సమీక్షించారు. జిసిసి సేకరించిన గిరిజన ఉత్పత్తులు,అటవీ ఉత్పత్తుల నిల్వలు,కొనుగోలు, విక్రయాలపై అడిగి తెలుసు కున్నారు.ప్రతీ నెలా 5 వ తేదీలోగా అంగన్వాడీ కేంద్రాలకు పాఠశాలలకు మధ్యాహ్నం భోజన పథకానికి నిత్యావసర సరుకులు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. కాఫీ సేకరణ లక్ష్యాలను సాధించాలని చెప్పారు. గిరిజన రైతులకు జిసిసి ద్వారా అందిస్తున్న రుణాలు, రుణాల రికవరీపై ఆరా తీసారు.రుణాల రికవరీ పై శ్రద్ధ పెట్టాలన్నారు.జిసిసి డివిజనల్ మేనేజర్లు డి.ఆర్.డిపోలను ప్రతీ నెలా తనిఖీ చేయాలని సూచించారు.డి.యం.లు ప్రతీ నెలా టూరు డైరీలను ఐటిడిఏ కు సమర్పించాలని ఆదేశించారు.గత వారం పాడేరు డి.ఆర్ డిపోను తనిఖీ చేయడం జరిగిందన్నారు.







డి.ఆర్ డిపోలో రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు.వచ్చే ఏడాది గిరిజన ఉత్పత్తులు సేకరణకు ముందుగా కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసి ఆదిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు.జిసిసి, డి.ఆర్ డిపోల సొంత భవనాలు,అద్దె భవనాలు,భవన మరమ్మతుల పై నివేదికలు సమర్పించాలన్నారు.జిసిసి స్థలాలు ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎం.డి.యు వాహనాల ద్వారా నిర్దేశించిన సమయానికి లబ్దిదారులకు రేషన్ పంపిణీ పూర్తి చేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు,జిసిసి డి.ఎం లు దేవరాజ్,సింహచలం వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతిశిక్షణాకార్యక్రమం

సిపిడిఓ జీవి రమణి :-





**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి19:-** చింతపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పనిచేయుచున్న అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక ఆరోగ్య పరిస్థితిని అవగాహన కలిగించుటకు కార్యకర్తలకుతగినసూచనలు కల్పించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఎడ్యుకేషన్ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సమన్వయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 3సం,, నుండి 8 సం,,మధ్య వయస్సు గల బాలురు బాలికలకు సమగ్ర అభ్యాసన పద్ధతిలో వికాసానికి సంబంధించి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం తేదీ.18వ తేదీ నుండి20 తేదీ వరకు మరియు 22 నుండి 25తేదీ వరకు జరుగుతుంది ఈ కార్యక్రమములో మండల విద్యాధికారులు వి.వి ప్రసాద్,బాదం నాయుడు, హెడ్మాస్టర్ అప్పారావు, సిడిపిఓ జివి రమణ, ఏ సి డి పి ఓ ఎం రామలక్ష్మి, ప్రథమ కో - ఆర్డినేటర్ వి వెంకన్న రిసోర్స్ పర్సన్స్, ఎం ఎస్ ఎన్ పాత్రుడు, డి శశి కుమార్, బి మునిబాబు, సూపర్వైజర్స్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేసా చట్టంపై అవగాహన కల్పించిన డిపిఓ లోవరాజు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎస్ హెచ్ జి సంఘాలకు పీసా చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో డిపిఓ లోవరాజు పాల్గొన్నారు. పిసా చట్టం పై ఉన్న హక్కులు, అన్ని అంశాలు, గ్రామసభలు, మాదకద్రవ్యాల వినియోగం నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా తరగతులలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి పాపారావు, ఏపీఎం సూర్యరావు, సెక్రెటరీ అరుణ్ కుమార్, ఎస్ హెచ్ జి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ పై శిక్షణ తరగతులు



**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19:** గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళలంటేనే చిన్నారులు ఇష్టపడేలా కార్యక్రమాలు ఉండాలని, ,ఏపిసి స్వామి నాయుడు అన్నారు. సి డి పి ఓ విజయకుమారి ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ లో మాట్లాడుతూ... ప్రీ స్కూల్ నుంచి అభ్యసన పద్ధతులు ఏ విధముగా చేపట్టాలని అనే దానిపై కార్యకర్తలకు తర్ఫీదు ఇచ్చారు. వారం రోజుల పాటు కల్పించే ఈ శిక్షణ తరగతులకు ప్రతి ఒక్కరూ విధిగా హాజరై తెలిపిన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ సి సి ఈ శిక్షణలో ఉండే ఉపయోగాలు వివరిస్తూ విద్యా శాఖ మధ్య సమన్వయం తో పని చేయాలని ఎం ఈ ఓ రాంబాబు కార్యకర్తలకు తెలిపారు. శిక్షణ ఎంత బాగా పిల్లలకు కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య నేర్పించ వచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ట్రైనర్ ఎల్ వి వి సురేష్ కుమార్, సూపర్వైజర్లు కనకమహాలక్ష్మి, కొండమ్మ, సునీత,బాలమణి , ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్మి కంపోస్టు తయారీ కేంద్రాలను పరిశీలించిన డిపిఓ లోవ రాజు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో డిపిఓ లోవరాజు వివిధ పంచాయతీలలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. సంకాడ రింతాడ మరియు జీకే వీధి గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను పరిశీలించారు. సంకాడ పంచాయతీలో వర్మీ కంపోస్ట్ తయారీని పరిశీలించారు. అక్కడ తయారు చేసిన వర్మి కంపోస్టును వ్యవసాయదారులకు విక్రయించటం జరిగింది. అలాగే వర్మీ కంపోస్ట్ వల్ల ఏర్పడే లాభాలను వివరించారు. మండలంలో అన్ని పంచాయతీలలో గల ఎస్ డబ్ల్యూ పిసి లలో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకాడ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ,ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవో పి ఆర్ డి పాపారావు, సంకాడ పంచాయతీ సెక్రెటరీ జ్యోతిరాణి, రింతాడ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, ఎస్ హెచ్ జి సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన తొలగించని ప్లేక్సీలు.

**కంఠరం పి హెచ్ సి లో సిబ్బంది నిర్లక్ష్యం.**

**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 19:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికి క%శీ%ఠరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సి ఎం జగన్మోహన్రెడ్డి తో ఉన్న ప్లాక్సిలే దర్శనం ఇస్తున్నాయి. మండలంలోని కంఠరం పి హెచ్ సి లో మాజీ ముఖ్యమంత్రి చిత్ర పటం తో ఉన్న ప్లేక్స్ తిలగించాలంటూ జిల్లా కలెక్టర్ సైతం అదేశాలు జారీ చేసినా ఇక్కడ నేటికీ తొలగించక పోవటం పట్ల మండల టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలిసిన కేవలం హాస్పటల్ లో సిబ్బంది నిర్లక్ష్యమే నని ఆయన మండి పడ్డారు. ఇదే పరిస్థితి లో అంతాడ సచివాలయం కార్యాలయ భవనంలో నేటికీ గత ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్టికర్ ను నేటికీ తొలగించకపోవటం పట్ల టీడీపీ నాయకులు ఇక్కడ



సిబ్బంది పై మండి పడుతున్నారు.తక్షణమే గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆయా చోట్ల లో ప్లేక్సీలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదివాసి ట్రస్ట్ నేను ఉన్నాను అంటూ వైద్య సహాయం:-




**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 19:-**గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ చెరుకుమడ్లు గ్రామానికి చెందిన బత్తుల భాగ్యనారాయణ అనే 11సం,,బాబు కు "బ్రెయిన్ సంబంధిత ఫిడ్స్ వ్యాధిబాధపడుతూ
బుధవారం ఆదివాసి ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలంపడాల్ . కలిసి విషయం తెలియజేయగా తక్షణమే స్పందించిన ట్రస్ట్ హెల్త్ కార్డ్ ఇచ్చి విశాఖపట్నం కార్పొరేట్ ఆసుపత్రికి పంపించడం జరిగింది.

## పెంగవ గ్రామంలో టోకి దేవత పండగ ఉత్సవాలు ముగింపు.





**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 19, పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండల పరిధిలో గల లో ముతా ప్రాంతమైన రాయగడ జమ్ము పంచాయతీ, పెంగవ గ్రామంలో టోకి దేవత ఉత్సవాలు గత పది రోజుల నుండి ఘనంగా జరుపుకుంటూ బుధవారం నాడు చివరి రోజుగా ముగించామని ఆ గ్రామస్థులు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ పండగ ప్రతి గిరిజన గ్రామాల్లో గిరిజన సాంప్రదాయ ఆచారం ప్రకారం ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుపుకుంటామని అన్నారు.
ఈ పండగ పది రోజులు పాటు ప్రతిరోజు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అందరూ చుట్టుపక్కల ఉన్న గ్రామలకు వెళ్లి దింసా నృత్యాలతో టోకి దేవత అమ్మవారిని ఊరేగించి ఆనంద పరుస్తామని,ఇలా పది రోజులపాటు గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఈ పండగను ఘనంగా జరుపుకుంటామని గ్రామస్తులు తెలియజేసారు .

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కోరమండల్ చేయూత





**ముఖ్యఅతిథిగా రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు డి.జి ఎం. హెచ్.ఆర్**

**ములగాడ ,పెన్ పవర్, ఫిబ్రవరి 19 :**జీ.వీ.ఎం.సీ పరిధి 58 వార్డ్, ఎదురువాణిపాలెం గ్రామంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటె డ్ వారి సౌజన్యముతో బుధవారం ఎదురువాణి పాలెం లోని మహిళలకు వారు ఆర్థికంగా ఎదగ డానికి వారికి జ్యూట్ బాగ్స్ అడ్వాన్స్ కోర్స్ నం దు శిక్షణ ను ఏర్పాటు చేశారు. సుమారు 30 మంది మహిళలకు, 45 రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంనకు కోరమాండల్ సంస్థ సుమారు గా 6 లక్షలు రూపాయలు ఖర్చు చేస్తున్నారు. శిక్షణ పూర్తి అయినా తరువాత వారికి కోర్స్ కు సంబంధించి కిట్ అందచేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా కోరమాం డల్ సంస్థ డి.జి.ఎం హెచ్.ఆర్,రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కోరమాండల్ సంస్థ నుంచి డాక్టర్ ఉదయ్ ,శేషపు. వెంకటరమణ -డిప్యూటీ మేనేజర్ సి.ఎస్.ఆర్,సి.ఎస్.ఆర్ ప్రతినిధి ధర్మాల వేణు గోపాల రెడ్డి,ఎదురు వాణిపాలెం గ్రామం నుంచి తొనంగి వెంకటరమణి గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న.ప్రభుత్వ విప్



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 19, పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో ఉన్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలుర, బాలికల కళాశాల, కే.జీ.బీ.వీ పాఠశాల, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బుధవారం నాడు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా, ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యులు తోయక. జగదీశ్వరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలపరిచిన పాకలపాటి. రఘువర్మ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి విలువ నిచ్చే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, లక్కగూడ మాజీ సర్పంచ్ కద్రక కళావతి, మాద్రాపు పురుషోత్తం నాయుడు, పొట్నూరు వెంకట నాయుడు, కోలా రంజిత్ కుమార్, చిన్నా, రాజు, మన్మధ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకుల అభివృద్ధికి తోడ్పడతా:-ఎమ్మెల్యే



**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 19:**కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న రజకులకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పెదగంట్యాడ గొడ్డువానిపాలెం సమీపంలో కంచుమాంబ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన బల్లల పండుగ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి రజకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వృత్తిలో కొనసాగుతున్న వారు తమ పిల్లలను మాత్రం ప్రయోజకులను చేసేలా బాగా చదివించాలని కోరారు. చదువు ద్వారా లక్ష్యాన్ని చేరవచ్చని సూచించారు. రజకుల సమస్యలను సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్ అప్పారావు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాట నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో మరో కార్పొరేటర్ బొండా జగన్,పి రమణ,ఎస్ పైడిరాజు,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాస క్రీడాకారులకు ఆట వస్తువులు పంపిణీ



**పద్మనాభం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :**పద్మనాభం శ్రీనివాస యువజన సేవా సంఘం రేవిడి వారి ఆధ్వర్యంలో మండలంలోని రేవిడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న యువకుల ను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి సెటిల్ బ్యాట్మెంటన్ కిట్టు ను వాలీబాల్ కిట్టును శ్రీనివా స సేవా సంఘం అధ్యక్షులు కోన సన్యాసి నా యుడు ,సెక్రటరీ పద్మనాభ స్వామి,కోశాధికారి మజ్జి శంకర్రావు, సహాయ కార్యదర్శి కంది సత్య నారాయణ, మాజీ అధ్యక్షులు పతివాడ ఇంద్ర రావు, సభ్యులు బర్ల మధు, ఒమ్మి పైడినాయు డు బుధవారం అందజేయడం జరిగింది.

# ఉత్తరాంధ్ర శాసన మండలి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం






పాకలపాటి రఘు వర్మ మద్దతు ఇవ్వడం హర్ష ణీయం

విశాఖ సౌత్ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 19** :రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశ, నిర్ణయాలతో పాకలపాటి రఘు వర్మ కు ఈ ఉత్తరాంధ్ర టీచర్లు శాసన మండలి నియోజక వర్గ ఎన్నికల్లో మద్దతు ఇవ్వడం ఆ నంద దాయకం. రెండు సార్లు శాసన మండలి సభ్యుడు గా వెనుక బడిన ఉత్తరాంధ్ర కోసం పని చేసిన రఘు వర్మ లాంటి వ్యక్తులకు టీచర్ ఓటర్లు మద్దతు ఇవ్వాలని విశాఖ సౌత్ ఎమ్మె ల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

విశాఖ టిడిపి కార్యాలయంలో పాకలపాటి రఘువర్మ మద్దతు తెలిపిన కార్యక్రమంలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఫిబ్రవరి 27 న జరిగే ఎన్నికల్లో టీచర్ ఓటర్లు కూటమి బల పరిచిన రఘు వర్మ కు అండగా నిలవాలని అన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఉపాధ్యాయునిగా, సమాజ సేవకుడు గా ఉత్తరాంధ్ర వెనుక బాటు రూపు మాపే లక్ష్యం తో పని చేసిన పాకలపాటి రఘు వర్మ ను శాసన మండలి లో మూడో సారి అడుగు పెట్టే వరకు టిడిపి జనసేనా బిజెపి కూ టమి పార్టీ నేతలు కృషి చేయాలని అన్నారు.

# వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రం పై సిబ్బంది అవగాహన ఉండాలి.



అల్లూరి జిల్లా పంచాయతీ అధికారి లోవరాజు.



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 19:-** చింతపల్లిలో ఈరోజు వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రము సందర్శించిన, ప్రజలందరికి అవగాహన కల్పించాలని అల్లూరి జిల్లా గ్రామపంచాయతీ అధికారి బి లోవరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతపల్లి మేజర్ సర్పంచ్ దురియా పుష్పలత, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో కలిసి ఘన వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రాన్ని(ఎల్ టి సి) సందర్శించి పరిశీలించారు. అనంతరం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు అందించారు. అందులో ముఖ్యంగా షెడ్డు వర్మీ కంపోస్ట్ తయారీ, ఇంటింటికి తడి చెత్త పొడి చెత్త, సేకరించుట, ప్రతిరోజు వాటర్ ట్యాంకులు క్లోరినేషన్, ఇంటి పన్ను వసూలు వంటి విషయాలపై చర్చించారు. ఇంటి పన్ను వసూలును ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించి ప్రచారం చేయాలని, అన్ని పంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలు నిర్వహణ చేయడానికి శిక్షణ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. వర్మీ కంపోస్ట్ తయారు చేయు విధానం, షెడ్ నిర్వహణ వంటి వాటిపై సచివాలయ సిబ్బంది, సభ్యులందరికీ శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సచివాలయం సిబ్బంది టి రామకృష్ణ, జి మంజు వాణి, ఎస్ లక్ష్మమ్మ, కె విజయలక్ష్మి, డి రమణమ్మ, డి హరిప్రసాద్, లిల్లీ, ప్రశాంతి పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ఎంపీ..











- **అప్పలనరసింహం 89వ జయంతి వేడుకలు**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ పార్లమెంట్ సభ్యులుశ్రీ శ్రీభారత్**

**గోపాలపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** ప్రభుత్వ విప్ , విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు తండ్రైన మాజీ ఎంపీ, కీర్తిశేషులు అప్పలనరసింహంలి 89వ జయంతి సందర్భంగా గోపాలపట్నం, ఎమ్మెల్యే గణబాబు నివాసం, ఆయన ఆధ్వర్యంలో అప్పలనరసింహం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ శ్రీభరత్, తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, శాసనమండలి సభ్యులు వి.చిరంజీవి, మాజీ శాసనసభ్యులు పిలా గోవింద్, టీడీపీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పిలా శ్రీను తదితరులు ముఖ్య నాయకులున్నారు. ఈ రక్త దానం కార్యక్రమంలో టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు మరియు అధిక సంఖ్యలో టీడీపీ , జనసేన , బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులతో పాటు వివిధ సంఘాల నేతలు, సభ్యులు అధికంగా పాల్గొని సుమారుగా 1200 వందల పై చిలుకుల రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గణబాబు తనయుడు, టీడీపీ యువనేత మౌర్య సింహ, టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, గళ్ళ చిన్న, శరగడం రాజశేఖర్, బల్ల శ్రీనివాసరావు, నందవరపు సోములు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు !







- **బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు !**
- **జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు**
- **విజయనగరం 2 వ పట్టణ సి.ఐ టి.శ్రీనివాస రావు**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 19** :విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐ.పి ఎస్ ఆదేశాలతో విజయనగరం 2 వ పట్టణ సి.ఐ,టి.శ్రీనివాసరావు మరియు సిబ్బంది కలసి పట్టణంలోని లంకా పట్నంలో ప్రజలు, యువత కు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కార్యక్ర మాన్ని చేపట్టారు,ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం 2వ పట్టణ పోలీసులు లంకా పట్నంలోని ఇంటింటికి తిరిగి మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే అనర్థాలను వివరించి,

వాటి జోలికి పోకుండా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులు చేపట్టేకంటే అవగాహన కల్పించడం తోనే నిర్మూలించవచ్చునని భావించి యువత లో చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా చేసేందుకు, చెడు అలవాట్లు నుండి బయటపడేందుకు 'సంకల్పం' అనే కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువత

ఒకసారి డ్రగ్స్ వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమ లో ఉంటారని, కాని డ్రగ్స్ వినియోగించడం ప్రారంభిస్తే త్వరితగతిన బానిసలుగా మారుతా రన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నా రు. డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువతకు వారి చెడు అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడి దురదృష్టవ సాత్తు నేరస్థులుగా మారుతున్నారన్నారు.

తల్లిదండ్రులు వారి పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారి నడవడికను గమనించాల ని, వారు మాదకద్రవ్యాల జోలికి పోకుండా చూడాలని 2 వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు కోరారు.మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్ర భావాలను తెలియపరుస్తూ విజయనగరం 2వ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలు యువత ప్లకార్డులను పట్టుకొని లంకాపట్నంలో ర్యాలీని నిర్వహించారు. ప్రజలందరూ మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని, వాటి వినియోగానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్సైలు కృష్ణమూర్తి, కనకరాజు,చంద్ర,ఎ.ఎస్ఐలు వై.పైడితల్లి, జి. అర్జున్ మరియు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది మరియు లంకాపట్నం

ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇన్చార్జిగా నియమితులైన

తిప్పల దేవన్ రెడ్డి కి అభినందనలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఫిబ్రవరి 19. :**

జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక వైఎస్ఆ ర్సిపి నియోజకవర్గ ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన తిప్పల దేవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో మరియు పూల బొకే సత్కరించి కృతజ్ఞతల తెలియజేశారు సీనియర్ నాయకులు మాట్లాడుతూ మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నా మని అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాం గ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారికి ఉన్న స్థానంలో నిలబడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారిని ఆయన్ని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు, 86 వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు ముద్దపు మురళీమోహన్, రాఘవ అప్పుడు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ గెలుపుకై ప్రచారం

ఏపీటీడీసీ డైరెక్టర్ రమేష్ నాయుడు



**చింతపల్లి పెన్ పవర్ , ఫిబ్రవరి 19 :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపుతోనే ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఏపీ టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను ఆయన పార్టీ శ్రేణులతో సందర్శించి స్థానిక ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మను గెలిపించాల్సిందిగా కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులందరూ కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఆయన గెలుపుతో ఉపాధ్యాయుల వివిధ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. పాకలపాటి రఘువర్మకి తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. విజయాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పూజారి నారాయణ మూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల ఉపకులపతుల నియామకం

వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ స్పందన




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఫిబ్రవరి 19** :కూటమి ప్రభుత్వంలో వర్సిటీల ఉపకులపతు ల నియామకం లో ప్రతిభకి పట్టం కట్టారు,ఎం.వి ప్రణవ్ గోపాల్, చైర్మన్ వి ఎం ఆర్ డి ఎ. వైఎస్ఆ ర్సీపీ పాలనలో విద్యాలయాలు.రాజకీయ పార్టీ కేంద్రాలుగా,నేతలకి విడిదులుగా పనిచేశాయి.

వైసీపీ నేతల పుట్టినరోజులు, వివాహ వేడుకల కు, విడిది కేంద్రాలుగా యూనివర్సిటీలను వాడే శారు.విశ్వవిద్యాలయ విద్యార్థులకు అన్నహారా లు లేక హాహాకారాలు వినిపించేవి.కూటమి ప్ర భుత్వం,విద్యా శాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ నేతృత్వంలో సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తు, మహోన్నతమైన, విద్యావంతు లను,మేధావులను ఉప కులపతులుగా నియ మించారు.పట్టా తీసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి సత్వర ఉపాధి, సమర్థనీయాభివృద్ధి కలిగిన జీవితాన్ని అందిస్తున్నారు.రాక్షస పాలనకు, రాముని రాజ్యానికి నిజమైన తేడాను ప్రజలు ఇప్పుడు గమనిస్తున్నారు అని పలికారు.

# ఓమ్మంగిలో ముద్రగడ పర్యటన....

పలు కుటుంబాలకు పరామర్శ....



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** మండలంలోని ఓమ్మంగి గ్రామంలో మాజీ మంత్రి వైసీపీ నాయుకులు ముద్రగడ పద్మనాభం, వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. ఓమ్మంగి గ్రామానికి చెందిన సుంకర వెంకన్న ఇటీవల కాలంలో మరణించిడంతో వారి కుటుంబాన్ని ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. ముద్రగడ మాట్లాడుతూ వెంకన్న మృతి తీరని లోటు అని వారి కుటుంబంతో ఉన్న అనుభందం మరువలేనిదని అన్నారు. గిరిబాబు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

# మండలంలో 210 మంది ఎమ్మెల్సీ ఓటర్లు

వై రామవరం, పెన్





OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER
ANDHRA PRADESH
Ground Floor, 5th Building, A.P. Secretariat, Velagapudi-522238

PRESS ANNOUNCEMENT

Date.15.02.2025

The Election Commission of India has announced the schedule for Biennial elections to Andhra Pradesh Legislative Council from 2 Graduates' (East-West Godavari Graduates', Krishna-Guntur Graduates) Constituencies and 1 Teachers' (Srikakulam-Vizianagaram-Visakhapatnam Teachers' Constituency) Constituency. As per the schedule, the Poll is to be held on 27.02.2025 (Thursday) **from 8.00 AM to 4.00 PM.**

2. In this regard, all the Private Managements / authorities of business, trade, industrial undertakings or other establishments, which work on 27.02.2025 in the State of Andhra Pradesh are hereby directed to grant necessary facilities to their employees / workers, who are registered voters in any of the above said Graduates' / Teachers' Constituencies, such as permission to attend office / duty late; adjustments of shifts; short absence of duty hours or otherwise so as to enable them to exercise their right of franchise on the day of poll i.e., on **27.02.2025 (Monday ) between 8.00 AM to 4.00 PM.**

VIVEK YADAV
CHIEF ELECTORAL OFFICER &
E. O. SECRETARY TO GOVERNMENT

Memo No. 2719893/Elecs.A/A1/2025-2, Dated :15.02.2025

**పవర్,ఫిబ్రవరి 19 :** మండలములో రెండు పోలింగ్ బూత్ లలో 210 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని మండల తాహసిల్దార్ పి. వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 27 తేదీన జరిగే ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని డొంకరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే పోలింగ్ బూత్ నెంబర్ 6 లో 25 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే పోలింగ్ బూత్ నెంబర్ 7లో 185 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం 4 గంటలకు ముస్తుందని తెలిపారు. రిజిస్టర్ అయిన గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు పోలింగ్ తేదీ రోజున పర్మిషన్ ఇచ్చే విధంగా ఆయా సంస్థలు చర్యలు తీసుకొని ఎలక్షన్ కమిషన్ తమ ఉత్తర్వులలో పేర్కొంది అని

# రంప శివాలయంలో ధ్వజారోహణం

- మహాశివరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,ఫిబ్రవరి 19:**
మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని రంపలోగల అతి పురాతన శివాలయంలో బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఆలయ ప్రధాన అర్చకులు
గొడవర్తి ప్రసన్నకుమార్ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 26న నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు సన్నాహకంగా ధ్వజారోహణం చేశామని ప్రధాన అర్చకులు ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ సంయోజిక్ గుడ్ల అంకా శ్రీనివాసరెడ్డి, రంపచోడవరం జిల్లా కార్యదర్శి కృష్ణ కిషోర్, జిల్లా సత్సంగ్ ప్రముఖు నల్లమిల్లి వెంకట రామరెడ్డి, మండల కోశాధికారి గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎస్ ఎం.ఇ సర్వే వేగవంతం కావాలి...

**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** ఎం .ఎస్ .ఎం. ఈ సర్వే వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ . శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు సంబంధిత అధికారులు, సిబ్బందితో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ ఎంఇ సర్వే ఇంకా దాదాపు 56 శాతం పూర్తి కావలసి ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 12376 యూనిట్లు సర్వే ను తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇదే పని పై ఉండాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలైన పార్వతీపురం, సాలూరు, పాలకొండ ప్రాంతాల్లో వెంటనే సర్వే పూర్తి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని అయినప్పటికీ జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వే పూర్తి కావడం వలన సంబంధ యూనిట్లకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఆయా సంస్థలు పొందుటకు వీలుగా వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు.
ఈ టెలి కాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపై అడ్డతీగల ప్రాంతీయ హాస్పిటల్ లో అవగాహనా కార్యక్రమం ....



**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి19:** క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని అడ్డతీగల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి వలన తీసుకోవలసిన జాగ్రత్తలపై హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు, మరియు సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ జి. లక్ష్మి మాట్లాడుతూ మూడు వారాలనుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, కఫమ్ లో రక్తం పడడం వంటి లక్షణాలు వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలని ,అలాగే ధుమాపానానికి దూరంగా ఉండాలని, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక చుట్టూ ప్రకల ఉన్న ఆశ కార్యకర్తలకు సమాచారం ఇచ్చి, దగ్గరలో ఉన్న అడ్డతీగల ప్రాంతీయ హాస్పిటల్ కి వచ్చి వైద్య పరీక్షలు చేయించు కోవాలని, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న దేవి,స్టాఫ్ సునీత,జి.డి. ఏ.దేవుడు. ఐసీటీఎస్. సునీత, ఆరోగ్యశ్రీ, సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది,వారు పాల్గొన్నారు..

# ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవాలి

సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు

**గంగవరం, పెన్ పవర్ ,ఫిబ్రవరి 19:**పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి గురికాకుండా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు సూచించారు. బుధవారం మండలంలోని కొత్తాడలో గల కస్తూరిబా బాలిక విద్యాలయం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు పాల్ ల్యాబ్ లో ప్రాక్టికల్స్ ను పరిశీలించి పాల్ ల్యాబ్ ట్యాబ్లను ఉపయోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశాలకు ఇంటర్ విద్యార్థులకు ఆన్లైన్లో శిక్షణ ఏర్పాటు చేస్తామన్నారు ఈ



కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లేశ్వరరావు, విద్యాలయం ప్రత్యేక అధికారిని పద్మావతి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా 29వ శ్రీరామ సప్తాహం.

పినపళ్లలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న గ్రామస్తులు

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19:**మండలంలోని పినపళ్లలో నున్న మెరక వీధి రామాలయం వద్ద 29వ శ్రీరామ సప్తాహ మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కలశ స్థాపనతో వేకువజామున ప్రారంభమైన ఈసప్తాహ మహోత్సవం తొలిరోజున గ్రామానికి చెందిన తోరాటి రుద్రయ్య దంపతులు పీటలపై కూర్చుని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తుల సందడి మధ్య భాజా భజంత్రీలతో మేళ తాళాలు, బాణాసంచా పేలుళ్లతో ఊరేగింపుగా వెళ్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నేటి ఆధునిక యుగంలోని సమకాలీన సమాజంలో రోజు రోజుకు భక్తి భావం, పరమత సహనం సన్నగిల్లుతున్న తరుణంలో సనాతన, సాంస్కృతిక సాంప్రదాయాలను పరిరక్షించి ప్రాచీన కళలకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతియేటా వ్యయ ప్రయాసల కోర్చి ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామస్తులు చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల సర్వత్రా ప్రశంసలు వర్షం కురుస్తుంది. ఈనెల 19న ప్రారంభమై 25వ తేదీ వరకూ జరిగే ఈసప్తాహ మహోత్సవంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ప్రఖ్యాతి గాంచిన 14



ప్రధాన భజన బృందాలు పాల్గొని భక్తి కీర్తనలు ఆలపించనున్నాయి. గ్రామానికి చెందిన ప్రముఖ భజన కళాకారుడు యేపూరి శివరాం నేతృత్వంలో శ్రీరామ భక్త భజన బృందం ప్రభాత సేవ, పవళింపు సేవ కార్యక్రమాన్ని మనోహరమైన రీతిలో నిర్వహించిన తీరు భక్తులను అమితంగా ఆకట్టుకుంది. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈశ్రీరామ సప్తాహ మహోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించారు. సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, సంగీత పెదబాబు, చామకూరి శ్రీనివాస్, కొత్తూరి సాయి రామకృష్ణ, ఉండమట్ల శ్రీనివాస్,నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ దేశభక్తుడు చత్రపతి శివాజీ

బిజెపి సీనియర్ నాయకుడు గట్టి సత్యనారాయణ

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 19 :**
మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు చత్రపతి శివాజీ అని బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈయన పట్టాభిషేకం చేసిన రోజును హిందూ సామ్రాజ్య దివస్ గా పేర్కొంటారని ఆయన తెలిపారు. బుధవారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ 395వ జయంతి పురస్కరించుకుని కాకినాడ ఇంద్రపాలెంలో వున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికీ కాకినాడ జిల్లా బీజేపీ, మరాఠీ సంఘం అధ్వర్యంలో పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడలో వున్న మరాఠీ సోదరులకు అభినందనలు తెలియజేసారు.ఛత్రపతి శివాజీ భారతీయ సంస్కృతి పరిరక్షణకు ఎంతో సేవ చేసారని, గో సంరక్షణకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.హిందు పండుగలను నిర్వహించారని మహిళలకు గౌరవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సాంఘిక దురాచారం అయిన సతీ సహగమనాన్ని నిషేధించిన సంస్కరనలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడలో వున్న మరాఠీ సంఘం పెద్దలు, యువకులు, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఫిబ్రవరి 19:**
ఉభయగోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ నీ గెలిపించాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు. బుధవారం కొయ్యలగూడెం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు కూటమి అభ్యర్థి కి ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, నియోజకవర్గ అబ్జర్వర్ పుచ్చ విజయ్ కుమార్, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కూటమి నాయకులు తోట రవికుమార్, నిర్మల కిషోర్, పారేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పర స్త్రీలను తల్లిగా భావించే దేశభక్తుడు చత్రపతి శివాజీ

డైరెక్టర్ డాక్టర్ నాయుడు




**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 19 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో జరిగాయి.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాల వేసి నమస్కరించారు. డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ గేరిల్లా యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడని అన్నారు. రాజనీతిజ్ఞుడిగా, దేశభక్తుడిగా ప్రసిద్ధి చెందిన శివాజీ మహారాజ్ పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డారని అన్నారు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేశారని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ , దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన జాస్మిన్ , స్నేహవల్లి లకు బహుమతులను అందించారు.మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం,వారిని స్మరించడం మంచి సంప్రదాయమని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ, ఇన్చార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తునిలో కూటమి ప్రభుత్వం దౌర్జన్యం దారుణం.

**-మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పై దాడి అత్యంత హేయమైన చర్య**

**-కూటమి ప్రభుత్వ దుర్మార్గాలను అడ్డుకుంటాం.**

**-ప్రత్తిపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 17:**తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో ఆయా పార్టీ శ్రేణులు వ్యవరించిన తీరు అందుకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.తునిలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అన్నారు.

మంత్రిగా పనిచేసిన దాడిశెట్టి రాజా పై పోలీసులు సమక్షంలో కూటమి నేతలు బరితెగించి దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పద్ధతి కాదన్నారు

వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా దాడిశెట్టి రాజా కి పోలీసులు రక్షణ కల్పించవలసింది పోయి కూటమినేతలకు అండగా నిలువడం సిగ్గు చేటన్నారు.

పోలీసులు సాయంతో కౌన్సిలర్లను ఎత్తుకుపోయే కార్యక్రమం చేయడం అతి దారుణమని ఈ సందర్భంగా దుయ్యాబట్టారు.మున్సిపల్ ఛైర్మన్ ఇంటిలో ఉన్న వైయస్సార్సీపీ కౌన్సిలర్లను తీవ్ర భయభ్రాంతులకు గురి చేయడంలో పాటు, మున్సిపల్ ఛైర్మన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి.. విధ్వంసాన్ని సృష్టించడం దీనికి పోలీసులు అండగా నిలవడం దురదృష్టకరమన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షకులమని కబుర్లు చెబుతున్న కూటమి నేతలు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం ఇంత దారుణంగా తెగబడ్డం చూస్తుంటే రాష్ట్రంలో అసలు రాజ్యాంగం పని చేస్తుందా లేక,

టీడీపీ నేతలు కొత్తగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.

ఇదే పరిస్థితి కొనసాగితే కచ్చితంగా వైయస్సార్సీపీ శ్రేణులతో కలసి తుని తరలి వెళ్లి టీడీపీ దుర్మార్గాలను అడ్డుకుంటామని గిరిబాబు హెచ్చరించారు.

తునిలో జరుగుతున్న పరిణామాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వయంగా వెళ్లి ఎన్నికలను పర్యవేక్షించడమేకాకుండా,



# లక్ష్మీ వల్లభుడిగా శ్రీనివాసుడు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19:**చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం నాడు గంధోత్సవం,వెంకటేశ్వర వ్రతం, ఆయనోత్సవం, డోలోత్సవం, ఆయుష్ హోమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారు అమ్మవారికి అత్యంత ఇష్టమైన గజవాహనంపై లక్ష్మీ వల్లభుడిగా దర్శనమిస్తూ ఊరేగారు. భక్తులు గోవింద నామస్మరణతో, భక్తి తన్మయులై స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 19.**మండలంలోని కోతులగుట్ట నందు ఉన్న ఏపీ ఆర్ బాలికల కళాశాల నందు బుధవారం నాడు విద్యార్థినులకు క్షయ వ్యాధిపై టీ బీ కంట్రోల్ సూపర్ వైజర్ ఆర్ రామాంజనేయులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల మించి దగ్గు,జ్వరం,ఆకలి మందగించడం,బరువు తగ్గిపోవడం,దగ్గినప్పుడు తెమడ పడడం ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ లక్షణాలు ఉన్నవారికి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వ్యాధి పూర్తిగా నయం అయ్యేందుకు మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నాయని తెలిపారు.ఈ వ్యాధి తో బాధ పడే వారు మందులతో పాటు మంచి ఆహారం తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీ బీ కంట్రోల్ ల్యాబ్ టెక్నీషియన్ సి హె చ్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# హుండిలే టార్గెట్.

**రెచ్చిపోయిన దుండగులు.**

**రథం ఆలయం, మారెడుబాక ల్లో చోరీలు.**



**మండపేట. పెన్ పవర్. ఫిబ్రవరి 19:**పవిత్రమైన ఆలయాల వద్ద గల హుండీ లే టార్గెట్ గా దుండగులు రెచ్చిపోయారు. బుధవారం తెల్లవారు ఝామున ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. మండపేట లో ప్రసిద్ధ చెందిన శ్రీ జనార్ధన్ అగస్తే శ్వర స్వామి ఆలయం రథం గుడి వద్ద శ్రీ అభంజనేయ స్వామి వారి భారీ విగ్రహం వుంది. అక్కడ వున్న స్వామి వారి హుండీ లో భక్తులు కానూకలు వేస్తారు. ఆ హుండీ ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పగలగొట్టారు. అందులో నగదు ఎత్తుకుపోయారు. ఈ క్రమం లో మారేడు బాకా పేపర్ మిల్లు వద్ద వున్న ఆలయం లో హుండీ నీ సైతం పగల గొట్టి అక్కడ నగదు తీసుకుపోయారు. ఈ రెండు చోరిలపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై టౌన్ సిఐ దారం సురేష్ స్పందించారు. ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. సమీప సి సి కెమరాలను పరిశీలించారు. దుండగులను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.కాగా ఆంజనేయ స్వామి ఆలయం లో గతం లో రెండు సార్లు ఈ విధంగా హుండీ బద్దలగొట్టి సొమ్ము దోచేశారు. కాగా ఇప్పటికీ ఆ కేసుల్లో పురోగతి లేదని అభంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు వాపోతున్నారు.

# వైభవంగా సమతా కుంభ్.



**బ్రహ్మోత్సవాల్లో పాపారాయుడు పూజలు.**

**మండపేట. పెన్ పవర్.ఫిబ్రవరి 19 :**శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో హైదారాబాద్ శంషాబాద్‌లోని ఆశ్రమంలో సమతా కుంబ్ 2025 ఉత్సవాలు బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈనెల 9 న ఈ ఉత్సవాలు ఆరంభం అయ్యాయి. శ్రీరామానుజాచార్ 108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు 19వ తేదీ బుధవారంతో ముగిశాయి. గత పదిరోజులుగా లోకకల్యాణం కోసం చినజీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీమన్నారాయణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు కర్రి పాపారాయుడు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపారాయుడు మాట్లాడుతూ ప్రపంచఖ్యాతి గాంచిన చినజీయర్‌స్వామి వారు అర్తమూరులో జన్మించడం గ్రామ ప్రజల పూర్వజన్మ సుకృతమన్నారు. కుడిపూడి రాంబాబు, పలివెల సుధాకర్ పాల్గొన్నారు.

# గిరిజనుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 19**: ఏజెన్సీ లోని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎక్కడికక్కడ పక్కా భవనాలు నిర్మాణాలు జరుగుచున్నవని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన విద్యార్థుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల విద్య అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. పెద్ద గెద్దాడ చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన విద్యార్థులకు ఏకలవ్య



మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా క్వాలిటీ విద్య అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ భవన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు.

# గిరిజనుడి వద్ద నుండి విల్లంబులు లాక్కున్న సబ్ డి ఎఫ్ ఓ





**వై రామవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** మండలంలోని అప్పర్ పార్ట్ లో ఉన్న పాతకోట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రంపచోడవరం సబ్ డి ఎఫ్ ఓ శిరీష ఒక గిరిజనుడి వద్ద నుండి విల్లంబులను లాక్కున్నారని ధారగడ్డ పంచాయతీ ఉపసర్పంచ్ ఎస్.రాఘవ ఆరోపించారు.

గిరిజనుల ఆచార వ్యవహారాలలో భాగమైన విల్లంబులు,కత్తి పట్టుకొని చేలలోనికి వెళ్లడం ఆనవాయితీ అని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం రంపచోడవరం సబ్ డి ఎఫ్ఓ తోపాటు అటవీశాఖ సిబ్బంది పాతకోట గ్రామం వచ్చారని తెలిపారు. కోండ్ల కామేశ్వరరావు అనే గిరిజనుడు విల్లంబులు పట్టుకొని చేల్లోనికి వెళ్తున్నాడని తెలిపారు. సదరు గిరిజనుడు వద్దనున్న విల్లంబులను సబ్ డియఫ్ఓ లాక్కున్నారని తెలిపారు. గ్రామస్తులందరము గిరిజనుల ఆచారంలో భాగమని తెలిపిన వినకుండా బలవంతంగా లాక్కు వెళ్లారని తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది గిరిజనుల యొక్క ఆచారమని వివరించబోగా, సిబ్బందిపై జులుం ప్రదర్శించారని గిరిజనులు తెలిపారు. గిరిజనుల యొక్క ఆచార వ్యవహారాలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే తమ సత్తా ఏమిటో నిరూపించవలసి వస్తుందని రాఘవ హెచ్చరించారు.ఈ విషయాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు రాఘవ తెలిపారు.

# యానిమల్ హస్బండరీ ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలి.

**బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి**



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 19 :**పశుసంవర్ధక శాఖలో పశు సంచార వాహనాలపై పనిచేసే సిబ్బందిని తొలగిస్తున్నట్లు ఆదేశాలు ఇవ్వడం దారుణమని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషు బాబ్జి, సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. వారు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖలో పశు సంచార వాహనాలు కాకినాడ జిల్లాలో 14 వాహనాలు ఉన్నవని ఈ వాహనాలలో డ్రైవర్లు, ఫార్మసిస్టులు, డాక్టర్లు పనిచేస్తున్నారని వీరందరినీ తొలగిస్తున్నట్లు వారికి వాట్సాప్ లో మెసేజ్లు పంపి నిలుపుదల చేశారని ఈ నిలుపుదల ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ వాహనాలపై పనిచేసే సిబ్బందికి రెండు నెలల నుంచి వేతనాలు బాకాయి ఉన్నవని బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. విధుల్లోకి తీసుకునే అంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. వీరిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రం ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ బకాయి జీతాలు చెల్లింపు కోసం తక్షణమే ప్రభుత్వంతో మాట్లాడతామని, వీరిని విధుల్లోకి తీసుకునేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మల్లిక, శ్రీను, రమణ, ప్రసాద్, సుమన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా స్మశాన వాటిక అభివృద్ధి పనులు...



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** మండలంలోని జగపతినగరం గ్రామానికి చెందిన స్మశాన వాటికలో దహనసంస్కార కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. స్థానిక ఎంపీటీసీ సభ్యులు,ఆళ్ళ నానాజీ,జగపతినగరం వార్డు మెంబర్ ఆళ్ళ శ్రీమన్నారాయణ దగ్గరుండి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు దహనసంస్కార కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు.శాశ్వత భవనంలో దహనం చేసేందుకు వీలుగా రెండు కాష్టాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మా ప్రియతమ నాయకుడు, జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో, ఎంపీపీ తోట రవి, మండల పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలతారాబాబు,స్థానిక నాయకులు సహాయ, సహకారాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలి-ఏఐవైఎఫ్ డిమాండ్

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 19 :** అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలిసి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. వై బాబి.

రాష్ట్ర ఉపాధ్యక్షులు.సిహెచ్ గీత. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ని వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేసి ఎనిమిది నెలలు కావస్తున్న ఆ మాటే మరిచారని చేసిన ఆ తొలి సంతకం ఏమైందని అన్నారు

నోటిఫికేషన్ లేక లక్షలాదిమంది నిరుద్యోగులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుని నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని కొంతమంది నిరుత్సాహంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా కలెక్టర్లకు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు అందజేశామని అన్నారు. వెంటనే చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. అలాగే అనంతపురం కర్నూలు కడప నెల్లూరు ప్రకాశం అల్లూరి సీతారామరాజు , అనకాపల్లి జిల్లాలలో పోస్టుల ఎంపికపై అన్యాయం జరిగిందని తక్కువ పోస్టులు మంజూరు చేశారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని జిల్లాల మాదిరే అవసరాలరీత్యా పోస్టులు పెంచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందిస్తూ వెంటనే ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు. వి లోవ. జిల్లా సహాయ కార్యదర్శి ఎం వీరబాబు, మైఖేల్ పాల్గొన్నారు.



# కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌లను..





ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** ఎ.కోడూరు మరియు కె.కోటపాడు పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ గారు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎ.కోడూరు మరియు కె.కోటపాడు స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.పైడపు నాయుడు, ఎ.కోడూరు ఎస్సై డి.లక్ష్మీనారాయణ, కె.కోటపాడు ఎస్సై ఆర్.ధనుంజయ్ మరియు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# పెండింగ్ ఈ చలానాల పై ప్రత్యేక డ్రైవ్

- ఈ-చలానాలను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి
- వాహనాలపై పెండింగులో ఉన్న ఈ- చలానాలు చెల్లించే వరకు
- వాహనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించిన
- పెండింగు ఈ-చలానాలను వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారుకు ఆదేశాలు
- రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించేందు కు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించిన విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వాహనదారులపై పెండింగులో ఉన్న ఈ-చలానాలను చెల్లించే వి ధంగా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 19న ఆదేశించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ పోలీసు స్టేషను పరిధిలో వాహన తనిఖీలు చేపట్టి, ఆయా వాహనాలపై పెండింగులో ఉన్న ఈ-చలానాలను వాహనదారులు,చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్లు చేపట్టి, వాహన తనిఖీల్లో వాహనాల రికార్డులను పరిశీలించి, ఆయా వాహనాలపై ఏమైనా పెండింగు ఈ-చలా నాలు ఉన్నవి, లేనిది చెక్ చేయాలన్నారు. ఆ యా వాహనాలపై ఏమైనా ఈ-చలానాలు పెం డింగులో ఉన్నట్లయితే, వాటిని వాహనదారులు చెల్లించేంత వరకు ఆయా వాహనాలను సీజ్ చేయాలన్నారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘిస్తు న్న వారిపై ఈ-చలానాలను విధిస్తున్నప్పటికీ వాహనదారులు వాటిని చెల్లిం చుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వాహనదారుల నిర్లక్ష్యంతో ఆయా వాహనాలపై ఈ-చ లానాలు పెండింగు లోఉండిపోతున్నాయన్నారు. కావున, పోలీసు అధికారులు ఈ తరహా వాహ నాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగు ఈ-చలానాలను వాహనదారులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగులోఉన్న ఈ-చలానా లను చెల్లించేంత వరకు వాహనాల ను కూడా సీజ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదే శించారు. వాహన తనిఖీలు చేపట్టే సమయాల్లో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడు పుతూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. అదే విధంగా ఎం.వి. నిబంధన లను ఉల్లంఘించిన వారిపై ఈ చలానాలను క్రొత్తగా విధించాలని, పెండింగులో ఉన్న చలా నాలను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# బెహరాలో అందుబాటు ధరల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు




**గోపాలపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** బెహరా హాస్పటల్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు నెల రోజులపాటు అందుబాటు ధరల్లో ఉంటాయని, బెహరా ఆసుపత్రి ఎండి. డాక్టర్ రవితేజ బెహరా తెలిపారు. కాలేయ సంబంధిత వ్యాదులకు, కిడ్నీ సంబంధిత వ్యాదులకు, గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కాన్ చాలా ముఖ్యమైనదని, ఎటువంటి ఆరోగ్య సమస్యలైన త్వరగా తెలుసుకోగలిగితే త్వరగా పరిష్కారం చేసుకొవచ్చు. అటువంటి అత్యవసరమైన అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు బెహరా హాస్పటల్ యాజమాన్యం సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రముఖ రేడియో డయోగ్నోసిస్ డాక్టర్ రాహుల్ కుమార్, డాక్టర్ జేడీ వెంకటేష్ లు ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరియు సాయంత్రం ఏడు గంటలనుండి తొమ్మిది గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ నెల 20 నుండి మార్చి నెల 20 వరకు నెల రోజులపాటు అత్యంత తక్కువ దరలకే అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న రోగులకు ఉచ్చిత అంబులెన్స్ సదుపాయం కల్పించి స్కానింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని అవసరమున్న ప్రతీ ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని డాక్టర్ రవితేజ బెహరా తెలిపారు.




# విద్యార్థులు నిజ జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను గుర్తించాలి





విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

**విజయనగరం క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** విజయనగరం పట్టణం కంటోన్మెంటులోగల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గీతం మరియు ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థు లు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 న నిర్వహించిన లూడోస్(లెట్ అజ్ దూ సైన్స్) ఎగ్జిబిషను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించారు, అనంతరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - కేంద్ర ప్రభుత్వం వివిధ విద్యార్థులు,పాఠశాల ఉపా ధ్యాయుల్లో నిజ జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను వివరించి, వారిలో సృజనాత్మకతను వెలికి తీసి, వారిని సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రోత్స హించేందుకు లూడోస్లెట్ అజ్ దూ సైన్స్అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన రోజువారి జీవితంలో సైన్స్ కు చాలా ప్రాముఖ్యత ఉందని, సమాజంలో నేడు మనం చూస్తున్న ప్రతీ విష యం, వినియోగిస్తున్న ప్రతీ వస్తువు కూడా ఆధునిక సైన్స్ మరియు టెక్నాలజీ ఫలితమే నన్నారు. నేడు మనం వినియోగిస్తున్న విద్యు త్, రవాణ మరియు కమ్యూనికేషన్, వైద్యం, శస్త్ర చికిత్సలు, వ్యవసాయం అన్నియూ కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ వలనే మనకు అందు బాటులోకి వచ్చాయన్న విషయాన్ని ప్రతీ ఒక్క రూ గుర్తించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. గీతం యూనివర్సిటీ అసోసియే ట్ ప్రొఫెసరు డా. బి.స్పందన మాట్లాడుతూ ,ఈ కార్యక్రమంలో భాగంగా గీతం-ఆంధ్ర యూనివ ర్సిటీ ప్రొఫెసర్స్, విద్యార్థులు 20 పాఠశాలలను సందర్శించి, 6000 మంది హైస్కూలు విద్యార్థు లను చైతన్యవంతులను చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. ఇందులో భాగం గా బుధవారం పోలీసు సంక్షేమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సైన్స్ ప్రాజెక్టులను వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయడంతోపాటు, విద్యార్థులు స్వయం గా ప్రయోగాలను చేసే అవకాశాలను కల్పించా మన్నారు. సైన్స్ ఎగ్జిబిషనులో విద్యార్థులకు ఫ్యాను తిరగడం, రిఫ్రిజిరేటరు, వాటర్ హీటరు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోను, టివి, రేడియో టెలిస్కోప్, థండర్ స్టార్మ్, ఆప్టికల్ ఇల్యూజన్ వంటివి పని చేసే విధానాలను విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ అసోసి యేట్ ప్రొఫెసరు డా. బి.స్పందన, స్కూలు ప్రిన్సిపాల్ సంధ్య, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలా రావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ ఎన్.గోపాల నాయుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, గీతం, ఆంధ్ర యూనివర్సిటీలకు చెందిన ఔత్సా హిక విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ జక్కంపూడి రాజాను..

శాలువతో సన్మానించిన విశాఖజిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్



**విజయవాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు ఆఫీస్ వద్ద విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్ చేతమీదగా రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ జక్కంపూడి రాజాకి శాలువ కప్పి, సన్మం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్, సూరిశెట్టి గణేష్, వర్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఉమ్మడి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్ సాహూ.



**కురుపాం/జియ్యమ్మవలస, పెన్ పవర్, ఫిబ్రవరి -19,** రక్తహీనత కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పార్వతీపురం విజయనగరం ఉమ్మడి జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్ సాహూ సూచించారు బుధవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా చినమేరంగి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా వసతి గృహం లో ఉంటున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు విద్యార్థులకు ఆరోగ్య సూచనలు చేశారు వసతి గృహంలో జరుగుతున్న మరమ్మత్తుల పనులను పరిశీలించారు విద్యార్థుల కోసం మెనూ ప్రకారం వండిన ఆహార నాణ్యతను పరిశీలించారు పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారి శంకరరావు పాల్గొన్నారు

## జిల్లాల ఎస్పీలు, ఇతర అధికారులతో..

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించన డిఐజి




**విశాఖపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం మరియు మన్యం పార్వతిపురం జిల్లాల ఎస్పీలు, ఇతర జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐపిఎస్ నిర్వహించారు. విశాఖపట్నం రేంజ్ కార్యాలయం నుండి నిర్వహించిన ఈ సమీక్షలో గంజాయి నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్, ఎన్.బి.డబ్ల్యూ అమలు, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు పోక్సో కేసులు, హేయమైన నేరాలు సంబంధించిన కేసులు పై సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న, గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక షీట్స్ తయారు చేయాలన్నారు. గంజాయి ఆస్తుల స్వాధీనానికి మరియు పీ.డీ యాక్ట్ పెట్టేందుకు వివిధ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న కేసుల పురోగతిని విశ్లేషించి, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఐజీ గారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హిట్ అండ్ రన్ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. అలాగే, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోక్సో, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి కేసులను త్వరగా విచారణకు తీసుకువెళ్లాలని, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు తుహిన్ సిన్హా, వకుల్ జిందాల్, అమిత్ బర్దర్, కె.వి.మహేశ్వర్ రెడ్డి, ఎస్.వి.మాధవరెడ్డి, ఇతర విశాఖపట్నం రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## బెహరాలో రాయల్ ఎన్ఫీల్డ్ క్యాంపస్ డ్రైవ్




**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** చెన్నైకు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపనీ రాయల్ ఎన్ఫీడ్ సంస్థ నరవ బెహరా విద్యా సంస్థల్లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్దులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారు. సుమారు 48 మంది విద్యార్థులు సంవత్సరానికి 2.24 లక్షల వేతనంతో సెలక్ట్ అయ్యారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ సుకన్య విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయాల్ ఎన్ఫీల్డ్ హెచ్ ఆర్ శ్రీనివాసన్, ప్రిన్సిపల్ అనీల్, భరత్ పాల్గొన్నారు.

## గోపాలపట్నం రైతుబజార్లో..

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పలువురు అధికారులు




**గోపాల్ పట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 19 :** గోపాలపట్నం రైతుబజార్ ను విశాఖపట్నం జిల్లా విజిలెన్స్ టీమ్ పి. పాపరావు, సెలక్షన్ గ్రేడే సెక్రటరీ డిప్యూటీ డైరెక్టర్ కిరణ్, దాట్మో ఎస్.కె యాసిన్, పెందుర్తి ఏఎంసీ సెక్రటరీ అరుణ మరియు భీమిలి ఏఎంసీ అసిస్టెంట్ సెక్రటరీ లక్ష్మి చైతన్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ టీమ్ రైతులు పండిస్తున్న పంట వివరాలను అడిగి తెలుసుకుని, వారి గ్రామాలలో గల రైతులు వద్ద ఎక్కువ పంట ఉన్నట్లు అయితే వారి పంటను రైతుబజార్ కు తీసుకువచ్చి, అమ్ముకునేందుకు అవకాశం కల్పించబడునని, రైతులు వారు పండించిన కూరగాయలు తీసుకొని రావాలని, స్థానిక పంటలు దిగుబడి అధికంగా ఉంటే హెూల్సేల్ నుంచి కొనుగోలు చేయరాదని ఆదేశాలు జారిచేసియున్నారు.